గాయత్రి
సమస్యలకు ఒక విలక్షణ పరిష్కారం

GAYATRI - A UNIQUE SOLUTION FOR ALL PROBLEMS



వేదమూర్తి తపోనిష్ఠ పండిత
శ్రీరామశర్మ ఆచార్య

ప్రథమ ముద్రణ
ప్రతులు : 6000

మూల్యము : రూ. 2-00

అనువాదం : సర్వజిత్

ప్రచురణ, ప్రతులకు :
వేదమాత గాయత్రి ట్రస్టు
గాయత్రీ శక్తిపీఠం
నారాకోడూరు - 522 222 గుంటూరుజిల్లా.
ఫోన్ : 0863 - 534440

ముద్రణ : దేవి ఆఫ్‌సెట్ ప్రింటర్స్ విజయవాడ.
ఫోన్ : 426148

గాయత్రి అర్చన ద్వారా మనం దుష్కర్మల నుండి అతి సులభంగా విముక్తులు కావచ్చును. గాయత్రి అర్చనలోని ప్రత్యేకత ఏమంటే, ఆమంత్రంలోని 24 అక్షరాలలో ఇమిడి వున్న శక్తి, ఉచ్చారణద్వారా హృదయంలో ఆవరించుకుంటుంది. ఆలోచనలలో సత్వగుణం (సుస్వభావము) రోజు రోజుకూ అధికమవుతూ, మనిషి ప్రకృతిలోనూ ప్రణాళికలోనూ మార్పును తీసుకువస్తుంది. ఎప్పుడైతే హృదయంలో ధర్మచింతన పెరుగుతుందో ఆ వ్యక్తి, ప్రవర్తన, చేసే పనులు ధర్మబద్ధంగా, ఉన్నతంగా వుంటుంటాయి.

ఒక వ్యక్తి యొక్క స్వభావం ఎల్లప్పుడూ ఒకేవిధంగా, నిర్దుష్టంగా వుండదు. పరిస్థితులను బట్టి, అనుభవాలను బట్టి ఇది మారుతూనే వుంటుంది. ఈరోజు దుష్కర్మలు చేస్తున్న వ్యక్తి, అతని జీవితమంతా దుర్మార్గుడుగానే ఉండాలని లేదు. అలానే ఈరోజు ఎంతో ధర్మాత్ముడుగా వున్న వ్యక్తి భవిష్యత్తులో కూడా అలానే ఉంటాడనీ చెప్పలేము.

పరిస్థితులు, అనుభూతులు మనిషిలో ఎంతటిమార్పు తేగలవంటే, అతడు సంపూర్ణంగా మారిపోయి నూతనంగా కన్పించగలడు.

దుష్కర్మ లేదా పాపం అనేది ఒక మానసిక స్థితి లేదా ఒక అలవాటుగా మనం చెప్పకోవచ్చును.

మనస్సులో దృఢంగా నిశ్చయించు కుంటే మనిషి పాపాన్ని అతి తేలికగా దూరం చేసుకోవచ్చును. గాయత్రి అర్చన ద్వారా లభించే శక్తి పాపచింతనను దూరం చేసుకునేందుకు సహకరించి అంతరంగంలో మార్పు జరిగేందుకు కావలసిన సాధనసంపత్తిని సమకూరుస్తుంది. పాపకర్మలనుండి విముక్తులు కావడం, గడ్డం గీసుకున్నంత తేలిక అయిపోతుంది. ఇప్పటి వరకూ తప్పుడు పనులు చేస్తూ చెడ్డ మార్గంలో నడుస్తున్న వారికి ఈమార్పు సంభవమా? అనిపించవచ్చును. అలా భావించనవసరంలేదు. ఇటువంటి నిరాశా పూరిత భావనకు గురికానవసరంలేదు. ఎందుకంటే, పడిన ప్రతీ వ్యక్తీ పైకి లేవవచ్చు, ప్రతి పాపాత్ముడు పవిత్రుడు కావచ్చును.

మనిషి అసహాయత్వం లోనో, అజ్ఞానంతోనో, చెడు సావాసం వల్లనో, పరిస్థితుల ప్రభావంతోనో పాపకృత్యాలు చేయడం మనం గమనించవచ్చును. మానసికంగా ఎదిగితే అప్పటి వరకూ చేసిన ఈ దృష్కృత్యాలు ఎంతో ఘోరమయినవిగా మనిషికి తప్పక అనిపిస్తుంది. ఇటువంటి పనులు అప్పుడువున్న మానసికస్థితి వలన జరిగినవి కాబట్టి, అందుకు లభించే దండన చాలా స్వల్పంగా వుంటుంది. మనిషి మనస్సాక్షికి సంబంధించి, ఎదురుగా మరణం

సంభవిస్తు న్నప్పుడు దయ, జాలి కలుగుతాయి. అంటే చంపడం అనేది ఒక పాపకార్యం అని మనం అర్థం చేసుకోవచ్చు.

మనిషి మానసిక స్థితిగతులలో పెద్దదో, చిన్నదో, అనేక వ్యత్యాసాలు సంభవిస్తుంటాయి. ఇటువంటి మానసిక స్థితి గల సందర్భాలలో, మానసికంగా బలహీనంగా వున్న క్షణాలలో, చేసిన దుష్కర్మలు మన దృష్టిలో ఘోరమయినవి అయినా, అవి అజ్ఞానంతో చేయబడినవి కాబట్టి భగవంతుని దృష్టిలో మాత్రం అంత ఘోరమయినవి కావు.

ఒక్కొక్కసారి ఎంతో సదుద్దేశంతో చేసిన పనులు తారుమారయి, నలుగురి దృష్టిలో చాలా హీనకృత్యాలుగా, దుష్కర్మలుగా దూషించ బడతాయి. అదే న్యాయ పరంగా చేస్తే, అంతగా నిందించ నవసరం లేనివిగా కనిపిస్తాయి. ఒక్కోసారి ఇవే దుష్కృత్యాలు మన్నించ దగినవేకాక, పదిమందిచేత మెప్పుకోలుకి కూడా నోచుకుంటాయి.

ఒక వ్యక్తి మరోవ్యక్తిని చంపి, అతని సంపద దోచుకుంటే, అది ఘోర పాపకృత్యం అవుతుంది. ఒక న్యాయాధికారి, ఒక సంఘ వ్యతిరేకిని విచారించి అతనికి ఉరిశిక్ష విధిస్తే, అది న్యాయబద్ధమవుతుంది. అలానే ఆ ఉరిశిక్షను నిర్వహించి అమలుజరిపే తలారి,

ఆపనిని న్యాయ బద్ధంగా నిర్వహించడమే అవుతుంది. ఉగ్రవాదుల బారినుండి ఒకవ్యక్తిని రక్షించే సందర్భంలో ఆ ఉగ్రవాదులను మట్టుబెట్టడం ఒక పవిత్ర కార్యమవుతుంది.

పైన చెప్పిన ముగ్గురూ ఏదో ఒక ప్రాణాన్ని బలితీసుకున్నారు. అయితే ఈ హత్యలు రకరకాల కారణాలను బట్టి జరిగాయి కాబట్టి, పై మూడూ నేరాలు కావు, వారు హంతకులూ కాబోరు.

దొంగతనం ఒక చెడుకార్యం. అయితే పరిస్థితుల ప్రభావం వలన ఒక్కోసారి ఇది చెడు కార్యంగా గుర్తించబడదు. ఒక సంపన్నుడు అన్యాయంగా, వాంఛితంగా ఇతరులను దోచుకుంటే అతడు దొంగఅవుతాడు. ఆకలితో ప్రాణం పోతున్న సమయంలో, ఆ ప్రాణం నిలుపుకునేందుకు ఒక పేదవాడు సంపన్నుని వద్ద ఏదయినా దోచుకుంటే అది నేరంక్రింద పరిగణనకి రాదు. అలాగే ఒక దుర్మార్గుడి సంపదను దోచుకుని, అది నలుగురికి ఉపయోగపడేలా వినియోగించడం కూడా ఒక ఉత్తమకార్యం క్రింద పరిగణించ బడుతుంది. పై సంఘటనలలోని ముగ్గురినీ ఒకే స్థాయికి, వర్గానికీ చెందిన దొంగలుగా మనం పరిగణించలేము.

పరిస్థితుల ప్రభావం వలన, అసహాయత్వము వలన, ధర్మ పరిరక్షణ కోసమో, విజ్ఞత అంతగా అభివృద్ధి చెందనందు వల్లనో ఏదయినా అవాంఛిత కార్యం ఎప్పుడయినా చేయవలసివస్తే, అటువంటి కార్యం నిరసించ వలసినదే అయినా, దాని వెనుక వున్న కారణాలు పాపచింతన లేనివి కనుక, అటువంటి కార్యం పాపకార్యం క్రింద పరిగణించబడదు.

పాపాత్ములు గానీ దుష్కృత్యాలు చేస్తున్న వారుగా మనం అనుకునే వారిలో చాలామంది, అటువంటి చేయతగని పనులు పైన వివరించిన కారణాలలో ఏదో ఒకదాని వలన చేయవలసి వస్తుంది. ఆపైన వారు తమ మామూలుస్థితికి వచ్చేస్తారు. అప్పటి పరిస్థితులలో వారు సమస్యలకు సమాధానం లభించకనో, కొన్ని అలవాట్లకు బానిస అయినందు వల్లనో, అటువంటి దుష్కర్మ చేయడం తప్పనిసరై నిస్సహాయులవుతారు. అటువంటి స్థితిని వారు ఎదుర్కోవలసి వచ్చింది కాబట్టి, వారలా ప్రవర్తించ వలసి వచ్చింది. లేకుంటే, వారు అనుకూల పరిస్థితులలో వుండి, సరియైన సాధన సంపత్తులను

కలిగి వుంటే, వారుకూడా మంచి వ్యక్తులుగా అభివృద్ధి చెంది వుండేవారు.

ప్రజలు, న్యాయవ్యవస్థల దృష్టిలో ఒకవ్యక్తి ఎంతటి దోషిగానో పరిగణింపబడినా, నిజానికి పాపాత్ములనేవారు ఈ ప్రపంచంలో చాలా తక్కువ సంఖ్యలో వున్నారు. పరిస్థితుల ప్రభావం వలన దుష్టులుగా మారినవారు, అతి తేలికగా సన్మార్గులుగా మారగల్గుతారు. ఎందుకంటే ప్రతి ఆత్మ పవిత్రమైనదే, పరమాత్మలో అదీ ఒక భాగమే.

చాలామంది, తాము ఎంతో పాపాత్ముల మనీ, చాలా దుష్కృత్యాలను చేశామనీ, తెలిసి లేక తెలియక చేసిన ఆ తప్పల దండకం చాలా పెద్దదనీ, ఇంతగా పాపకూపంలో ఇరుక్కుపోయిన తమ పాపాలకు నిష్కృతిగానీ, క్షమగానీ దొరకదనీ, తమకు రక్షణ లభించదనీ దృఢంగా భావిస్తుంటారు. అయితే ఇటువంటివారు తెలుసుకోవలసిన దేమిటంటే, ఎప్పుడయితే వారు సన్మార్గంలో ప్రయాణించేందుకు ఒట్టుపెట్టు కుంటారో అప్పుడే వారు గతంలో చేసిన అనేక పాపాలు చిల్లులతో కూడి, పాతబడిపోయిన గుడ్డలా ఆ 'గతం' మిమ్మల్ని వదిలి జారిపోతుంది.

గాయత్రి - సమస్యలకు ఒక విలక్షణ పరిష్కారం

గతంలో చేసిన పాపాలకు మనస్పూర్తిగా పశ్చాత్తాపంచెంది, అటువంటి కోరికలకు ఇకపై తావీయకపోయినట్లయితే మనం గతంలో చేసిన పాపాలు, వాటి ఫలితాలనుండి విముక్తులవుతాము. అయితే గతజన్మలో చేసిన కొన్ని కృత్యాల వలన ఈ జన్మకు సంక్రమించిన ప్రారబ్దకర్మల ఫలితం మాత్రం ఈజన్మలో ఎప్పుడో ఒకప్పుడు అనుభవించక తప్పదు. అంతేకాక ఈ ప్రారబ్దకర్మలు, మరికొన్ని పాపకృత్యాలకు వాహకాలుగా పని చేస్తాయి. ఏది ఏమయినా మనిషి గతంలో చేసిన దుష్కర్మలను తెలుసుకొని, పశ్చాత్తాపం చెంది, దుష్టమార్గాన్ని వదలి వేస్తే భగవంతుని విధి అనే న్యాయస్థానంలో మనిషి తప్పక మన్నింపబడతాడని మనం తెలుసుకోవాలి.

గాయత్రిని ధ్యానించడం ద్వారా మనం సంతరించుకునే మానసిక శక్తి చెడు ఉద్దేశ్యాలు, చెడ్డఅలవాట్లను, పాపపు ధృక్పథాన్ని ధ్యానించేవారి మనసునుండి తేలికగా తొలగించి వేస్తుంది. చాలామంది సందేహంగా "నేను ఫలానా చెడు ఉద్దేశ్యాలను కలిగివున్నాను. మాంసాహారాన్ని మానేందుకు ఎంత మాత్రం ప్రయత్నించడంలేదు.

కొన్ని పాపకార్యాలను చేసివున్నాను. నేను గాయత్రిని పూజించేందుకు అర్హుడినా ?" అని అడుగు తుంటారు. వారి ప్రశ్నకు సమాధానం ఒక్కటే! గాయత్రి ఒక సబ్బువంటిది. మురికిని తొలగించేందుకే సబ్బు తయారుచేయబడినప్పడు, సబ్బువాడితే మురికి తొలగిపోతుందా ? అని ప్రశ్నించినట్లు వుంటుంది. ఇది వ్యర్థమయిన ఆలోచన. గాయత్రి ఒక ఆధ్యాత్మిక సబ్బువంటిది. ఇది చెడు ప్రభావాలను, ద్వంద్వ ప్రకృతిని, మనస్సులోని వివాదాలను తొలగించగలిగే ప్రభావశాలి. కాబట్టి పాపకూపంలో ఇరుక్కున్న వ్యక్తి గాయత్రిని ఉపయోగించేందుకు ఎంతమాత్రమూ సంశయించ నవసరం లేదు.

ఆంతరంగిక పరివర్తనతో చెడు ఉద్దేశాల నుండి విముక్తులు కావడం నిశ్చయంగానూ తేలికగానూ జరుగుతుంది. ఈరోజు దుష్టుడుగా వున్న వ్యక్తి రేపు సన్మార్గుడుగానో, పుణ్యపురుషుడుగానో మారాడంటే అందులో అసంభవం గానీ, ఆశ్చర్యకరమైన సంగతిగానీ ఏమీలేదు. గాయత్రీ పూజ ద్వారా పాపాలు నశిస్తాయనే విషయాన్ని కుండ బద్దలుకొట్టి నట్లుగా, స్పష్టంగా వేదాలలో తెలియజేయడం జరిగింది.

ఇలా కొన్ని మంచి విధానాలద్వారా గతంలో చేసిన దుష్కర్మల ఫలితం నుండి విముక్తులు కావచ్చును అని తెలిసిన తరువాత, కొంతమంది తిరిగి ఆ చెడ్డకార్యాలను చేసి, ఈ విధివిధానం పాటించి విముక్తులు కావచ్చులే అని భావిస్తారు. ఇలాచేసి గతంలో చేసిన తప్పలు, పాపాలనుండి విముక్తులయిపోయామనుకోవడం పొరపాటు. ఇకముందు కూడా ఇటువంటి పాపకర్మలు చేసి, గాయంత్రిని పూజించడంద్వారా వాటి నుండి విముక్తులయి, మరల పాపకర్మలు చేసుకునే మంచి అవకాశం మనకు లభించింది, అని కూడా వారు అనుకోవచ్చును.

ఇటువంటి భావనలేమయినా పుడితే మీరు వాటిని సమూలంగా పెరికివేయండి. నేరాలు, పాపాలు చేస్తూనే ఉన్నప్పడు మనిషి ఎప్పటికీ పాపాత్ముడుగానే వుండిపోతాడు. ఒక వంక పాపాలు చేస్తూ, మరోవంక పూజలు చేసినంతమాత్రాన అతడు వాటి నుండి విముక్తుడవుతాడని భావిస్తే అది పెద్ద పొరపాటు, అలా ఎన్నటికీ జరగదు.

పాపకార్యాలను నిరసిస్తూ, చెడు తలంపులు రాకుండా జాగ్రత్తపడుతూ, శరీరానికి మల,మూత్రాలు

అంటినప్పుడు వెంటనే ఎలా శుభ్ర పరచుకుంటామో అలా పాపపు ఆలోచనల నుండి దూరంగానూ, పరిశుభ్రంగా ఉండే మానసిక స్థితిని పొందగలిగి నపుడు మాత్రమే, మనిషి పాపకార్యాలను చేయాలనే తలంపుల నుండీ, ఆ మార్గంనుడి విముక్తుడు అవుతాడు. అప్పుడు మాత్రమే అతడు, 'భగవంతుడంటే ప్రార్థన, పూజ అనే లంచం తీసుకొని, మనిషి నిరంతరం చేసే పాపాలను క్షమిస్తాడు' అనే భావన నుండి దూరంకాగలడు..

గతంలో చేసిన పాపకర్మల గురించి, పాపపు ఉద్దేశ్యాల గురించి తెలుసుకొని వాటిని వదిలివేసి, అవి చేసినందుకు పశ్చాత్తాప పడిన వారి నేరాలపట్ల భగవంతుని కార్యాలయంలో ఒకింత కనికరపు దృష్టితో చూడబడి, కొంత మన్నింపును పొందగలుగుతాయి.

పిల్లలు ఏదైనా అవాంఛనీయమైన పని చేసినప్పడు తల్లి వారిని గదమాయిస్తుంది. విద్యార్థి మొద్దులా ప్రవర్తిస్తే ఉపాధ్యాయుడు బెత్తాన్ని ఉపయోగిస్తాడు. సాంఘిక ధర్మాలు, భంగ పడినప్పడు, స్థానికసంస్థలు శిక్షను అమలు చేస్తాయి. న్యాయం భంగపడినప్పడు, అలా చేసిన వారికి జరిమానా, జైలుశిక్ష, బహిష్కరణ లేదా మృత్యుదండన కూడా

విధించబడుతుంది. అంటే నేరాలను నిర్మూలించ డానికి, శిక్షను అమలు జరపవలసి వస్తుంది.

పాపకర్మలు చేసినవారికి భగవంతుడు శారీరక రుగ్మతలు మరియు వస్తుసామగ్రి కొరతతో బాధపడేటట్లు శిక్షవిధిస్తాడు. అయితే ఈ సూత్రం 'కంటికి బదులుగా కన్ను', 'పన్నుకు బదులుగా పన్ను' లా ప్రతీకారం తీర్చుకునేందుకు ఉద్దేశించినదిగా కాక, చాలా ఉన్నతమైన ఆధ్యాత్మిక ఉద్దేశ్యం కల్గినదిగా మనం అర్థంచేసుకోవాలి. 'శిక్ష' ద్వారా మనిషి ఎదుర్కొనే అసంతృప్తి మనిషి మనసులో ఒక అలజడిని సృష్టించి, ఒకవిధమైన ప్రతిచర్యను కలిగించి, మనిషి మనసులోపల దాగివున్న దురాలోచనలను దులిపి, దూరంచేసి, అతడు ప్రయాణిస్తున్న దుష్టమార్గం నుండి మంచి మార్గం లోకి మరలేటట్లు చేయగలుగుతుంది.

ఇతరులు విధించే శిక్షకు గురియయి నందువలన, మనకు మనంగా పశ్చాత్తాపంతో మనసు పరిశుద్ధులను చేసుకునేందుకు ప్రయత్నిస్తాము. ఇలా మనకు మనంగా ఇష్టాపూర్వకంగా ఈ విధమైన ప్రక్రియను చేపట్టి పరిశుద్ధత పొందినందువలన కలిగే లాభం, అదే ప్రక్రియ ఇతరులు బలవంతం మీద ఆచరించి నందువలన కలుగదు. ఇలా స్వయంగా

పశ్చాత్తాపం పొందినందువలన ఇందులో మనం అవహేళనకు గానీ, ప్రతీకారం తీర్చుకోవాలనే భావనకుగానీ, గురి అయ్యే అవకాశం ఎంతమాత్రం ఉండక, ఆధ్యాత్మిక ఆనందం అనుభవిస్తూ, సాహసం ధైర్యాలు మనసులో రూపుదిద్దుకుంటూ అందరిచేతా ఎంతగానో గౌరవించబడడం మొదలవుతుంది. పాపాలను రూపుమాపేటందుకు మనసులో, ఆత్మలో అగ్ని ప్రజ్వరిల్లాలి. ఇలా ప్రజ్వరిల్లిన అగ్ని హానిచేయాలనే ప్రేరణలను, పాపచింతనను నశింపచేస్తుంది. ఆ అగ్నిద్వారా వెలువడే కాంతి, వెచ్చదనాలు మనిషిలోని దైవ గుణాలను ఉద్దీపింపచేస్తుంది. దీని కారణంగా మనిషి మానసికంగా ఎంతో దృఢంగానూ, విజ్ఞుడి గానూ వెలుగొందుతూ వుంటాడు.

మన వేదాలలో, జీవితానికి సంబంధించిన కర్మకాండ, ఉపాసన, ప్రార్థన, స్నానం, ఆలోచనా విధానం అనేవి ఇలా వుండాలని చాలా వివరంగా విశదీకరించ బడ్డాయి. వీటిని అర్థంచేసుకుని, సాధకుడు ఈ కర్మకాండలను అనుసరించి, అవలంబించడం మొదలుపెడితే, ఒకేపని నుండి రెండు విధాల లాభాలను అందుకోగల్గుతాడు.

గతంలో మనమేదయినా తప్పిదం, పాపకర్మ, దుష్కృత్యం చేసివుంటే, దానివలన మనకు సంక్రమించిన చెడు ఫలితాలను నిజంగా తొలగించుకోవాలనుకుంటే, ఆ తప్పుగురించి అర్థం చేసుకొని, జీవితంలో తిరిగి ఆ తప్పులను చేయమనే నిర్ణయం దృఢంగా చేసుకోవాలి. దానితోబాటు, పశ్చాత్తాప ప్రక్రియ ఏదయినా చేసుకుంటే, ఆ నిర్ణయం మరింత దృఢతరమవుతుంది. మరింత దృఢంగా దానిని ఆచరించ గలుగుతాము. సుస్వభావంతో కూడిన జీవితపు దృక్పథం, పైన తీసుకున్న నిర్ణయానికి మరింత ఊపునిస్తుంది, అందుకు కావలసిన శక్తిని అందిస్తుంది. ఎంతో ఉన్నతమైన స్వభావాన్ని సంతరింపజేసి దానిద్వారా పవిత్రమై, భక్తిశ్రద్ధలు, మన్నింపులతో కూడుకున్న జీవితాన్ని మనిషికి అందిస్తుంది. 'గాయత్రి'ద్వారా అందిన శక్తి మూలంగానూ, తాను చేసే తపస్సు, పశ్చాత్తాపాల వలన మనిషి, గతంలో చేసుకున్న పాపకర్మ ఫలితం, అది ఎంత నికృష్టమయినదయినా, తొలగించుకో గలుగుతాడు.

నిజానికి ఇలా చేసుకున్న పాపఫలితాన్ని తొలగించుకోవడం సాధ్యమా ? అనే ప్రశ్న తలెత్తితే,

మనం ఆత్మపరంగా శుద్ధంగా, కలుషితం కాకుండా జ్ఞానయుతంగా, బాంధవ్యాలకు అతీతంగా వుండ గలిగితేనే, సాధ్యమని మనం తెలుసుకోవాలి. స్వచ్ఛంగా పారదర్శకంగా వుండే గాజుపాత్రలు, వాటంతట అవి శుద్ధంగా, స్వచ్ఛంగా వుంటాయి, ఏవిధమయిన రంగునూ కలిగివుండవు. అందులో మనం రంగుకలిపిన నీరు పోయగానే ఆ పాత్ర రంగుపాత్రలా కన్పిస్తుంది. ఆ రంగునీరు తీసివేసి మరోరంగునీటిని పోస్తే అదే రంగుగల పాత్రలా మారి కన్పిస్తుంది. ఈ విధంగా ఏరంగుగల నీటినిపోస్తే ఆపాత్ర ఆరంగును సంతరించు కుంటుంది. అదేవిధంగా మనిషియొక్క ఆత్మ స్వతహాగా ఏ తప్పను ఎరుగనిది, శుద్ధమైనది అయివుంటుంది. అయితే మనిషి యొక్క గుణగణాలు, అతడు ఆచరించే పనులు, అతడి దృక్పథాన్ని బట్టి అతడి ఆత్మ ఆ స్వభావాన్ని సంతరించు కుంటుంది.

ఆత్మ శుద్ధమయినది, మార్పుకు అతీత మయినది. కేవలం మనసు, తెలివి, చిత్తము (ఏకాగ్రత అనే మనోవిభాగము) అహం అనేవి మాత్రం రకరకాల ప్రభావాలకు గురయి మారుతూ మనిషిని అసహజం గానూ, దౌర్భాగ్యుడిగానూ, వక్రబుద్ధి గలవాడిగానూ ప్రవర్తించేలా, కన్పించేలా చేస్తుంది. ఈపరిస్థితిలో

కనుక మార్పును తీసుకురాగలిగితే, ఈరోజు ఎంతో దుర్మార్గుడిగా ప్రవర్తించే మనిషి రేపు సాధువుగా మారడం పెద్ద విశేషం కాదు.

గతంలో చెడుమార్గంలో నడిచి ప్రక్క దారులుపట్టి, జీవితంలో చాలా విలువైన భాగాన్ని కోల్పోయిన వ్యక్తి, ఆ గతాన్ని గురించి అదే పనిగా ఆలోచిస్తూ, దు:ఖంతో పశ్చాత్తాపపడిపోతూ కృంగిపోతున్నందువలన మనిషి ఏమీ సాధించ లేడు. గతం సంగతి వదిలిపెడితే, మిగిలిన జీవితం విలువ తక్కువయినదేమీ కాదు.

పరీక్షిత్తు మహారాజుకు మరణం తథ్యం అని ఒక్కవారం మాత్రమే జీవితం మిగిలివుంది అని తెలిసి పోయింది. అతడు తెలివిగా ఆవారంరోజులను దృఢనిశ్చయంతో ఎంతో ఉప యుక్తంగా, ఉపయో గించి, తనకు అవసర మయిన, లాభ కరమయిన, రక్షణను పొందగలిగాడు.

మానసికంగా స్థిరత్వం లేనివారు, మూర్ఖులు, పిరికివారు, ఆరోగ్యపరంగా బలహీనుల కంటే, చురుకుగా, ఉత్సాహంగా, శక్తివంతంగా, స్ఫూర్తితో, శ్రద్ధతో పనిచేసేవారు ఆధ్యాత్మికమైన అభివృద్ధి అతిత్వరగా పొందగలుగుతారనేది రుజువు చేయబడిన

సత్యం. ఎందువల్లనంటే జీవశక్తి తక్కువగా ఉన్నవారిలో, శక్తియొక్క ప్రాప్తి స్వల్పంగా వుంటుంది. అందువలన వారు భక్తులుగానూ, సత్ప్రవర్తనగలవారి గానూ వున్నాసరే వారిలోని ఆంతరంగిక శక్తియొక్క పరిమాణం చాలా అల్పంగా వున్నందువలన, అభివృద్ధి చాలా మందకొండిగా వుంటుంది. ఎవరయితే శౌర్యము మరియు జీవశక్తి యొక్క ఉత్పత్తికేంద్రాలను కల్గివుంటారో, ఆశక్తి సంపన్నులు ఏమార్గంలో ప్రయాణించినా వారు అంతులేని విజయ పరంపరలను అందుకుంటూనే వుంటారు. రౌడీలుగా చలామణీ అవుతూ వారి బావుటాలను తత్సంబంధిత కార్యక్రమాల నిమిత్తం ఎత్తుగా ఎగురవేసే వారుకూడా ఒకవిధంగా శక్తివంతులే, అయినా, వారిలోని శక్తి తప్పత్రోవకు మళ్ళించబడుతుంది. అదేశక్తి సత్కార్యాల నిమిత్తం వాడబడితే, ఈమార్గంలోకూడా వారు అత్యద్భుత ఫలితాలను అందుకుంటారు.

ఆధ్యాత్మిక అభ్యున్నతి ఒకవిధంగా విశేష పరిశ్రమతో కూడుకున్నది. అమితంగా కండ బలం కలవారు, కష్టించి పనిచేసేవారు, అంతులేని ధైర్యం కలవారు, అమిత ఉత్సాహవంతులు మాత్రమే ఈ మార్గంలో పయనించగలుగుతారు.

చెడుమార్గంలో నడుస్తూ అంతులేని దుష్కార్యాలను చేసినవారు, దారితప్పినవారు అయినాసరే వారికోసం గాయత్రీమాత వెచ్చనిఒడి సేద తీర్చేందుకు సిద్ధంగా వుంటుంది. గతంలో ఎన్ని తప్పులు, పాపాలు చేసినాసరే, మళ్ళీ అలా ప్రవర్తించం అని శపథం చేసుకుని, మంచిమార్గంలో నడుస్తుంటే వారు తిరిగి వారి సహజమైన ఆధ్యాత్మిక గుణగణాలను శుద్ధతను పొందగలుగుతారు. గాయత్రీ అర్చన ద్వారా ఈమార్గంలో అభివృద్ధి తప్పక జరుగుతుంది. మనిషిలోని చెడు ప్రేరణలు ఒక్కసారిగా మటు మాయం కాకపోయినా, గాయత్రిని చేసే ప్రార్థనల వలన, ఆ చెడు ప్రేరణలు నెమ్మదిగా తగ్గుతూ, మంచి గుణాలకు స్థానమిస్తూ మనిషి మంచి ఆలోచనలు, మంచి కర్మలు చేసేందుకు కావలసిన స్థితిగతులు ఏర్పడతాయి.

ఈ ప్రపంచంలో మనం అనుభవించే అసంతోషం మనం చేసిన పాపాల యొక్క ఫలితమే. ఇలా చేసిన పాపాల ఫలితం, మనం హానిచేసినవారి చేతుల్లో దెబ్బలు తినో, సంఘంలో హీనంగా చూడ బడో, ప్రజల అసంతృప్తి, సహకార లోపం వలన [illegible]న హాని లేదా నష్టం వల్లనో, లేదా ప్రభుత్వం

చేతిలో శిక్షించబడో ఈ పాప ఫలితాల్ని మనం ఒక్కసారి వెంటనే అనుభవించేస్తాము. ఒకవేళ ఎవరయినా పైనచెప్పిన ఈ ఫలితాలనుండి తప్పించుకోగలగినా, వారు పక్షపాతం లేని భగవంతుని న్యాయం నుండి తప్పించుకోలేరు. శారీరకంగా, మానసికంగా వైకల్యాలకు గురయిన వారిని, అసహజంగా వున్నవారిని, దీర్ఘవ్యాధులతో బాధపడు తున్నవారిని చూస్తే వీరు దేవుడు విధించిన శిక్షను అనుభవిస్తున్నవారని మనం తేలికగా అర్థం చేసుకోవచ్చు.

మనం ఎంత ఖచ్చితంగా మన విధులను నిర్వర్తిస్తున్నా, ఒక్కోసారి అనుకోని సమస్యల వలయం చుట్టుముట్టడమో, లేదా ఎంతగా శ్రమించినా ఫలితం, విజయం అందకపోవడమో జరిగి, మనం దీనికి కారణం విధి అనీ, గత జన్మల కర్మల ఫలితంగా ఈ జన్మలో అనుభవిస్తున్నామని అనుకోవడం తప్పనిసరి అవుతుంది.

ఇతరులు మనతో ఎలా ప్రవర్తించాలని కోరుకుంటామో, మనం ఇతరులపట్ల అదేవిధంగా ప్రవర్తించాలి. ఇతరులకు హానిచేసి మనం లాభం పొందే విధానాలను అవలంబించకుండా ఉండేలా మనల్ని మనం దిద్దుకోవాలి.

గాయత్రీ మంత్రం, మనం పాపపు మార్గం లోకి మళ్ళినపుడు హెచ్చరించే ఒక 'అలారం' గంట వంటిది. భగవంతుడు అంతటా వ్యాపించి వున్నాడు. అతడికి పక్షపాతం లేదు. అతడికి తెలియకుండా నువ్వు ఏతప్పనూ చేయలేవు, అలాగే చేసిన తప్పుల ఫలితాన్ని అనుభవించకుండా తప్పించుకోనూ లేవు. మంత్రంలోని ప్రథమ పాదంలోవున్న 'ఓం భూర్భువః స్వః' అనే పదాలు, మనకు ఎల్లప్పుడూ ఇతరులతో స్నేహపూర్వకంగా మెలగాలని, దయ, ప్రేమ, దానగుణాలను కలిగి, సత్యవంతుడై ఇతరులకు సహాయపడుతూ ఇతరులతో ఆహ్లాదంగా మెలగాలనే విషయాన్ని విశదపరుస్తున్నాయి. ఈ విధమయిన దృక్పథంతో, గాయత్రీమాత అనుగ్రహం పొందిన వారు, సాంఘికపరమయిన దుఃఖ, క్లేశాల నుండి విముక్తు లవుతారు.

సాధారణంగా మన కుటుంబ సభ్యులేకానీ, బంధువులేకానీ, చుట్టుపక్కల నివశిస్తున్నవారుగానీ మనతో ఏదయినా గొడవ, సంఘర్షణ, మనపై ద్వేషం, అసూయ, విభేధాలు మొదలగు వాటి వలన, కావలసిన విధంగా మనతో సహకరించరు. మనం కోరేది మంచితనమే అయినా అది వారి నుండి లభించదు. సరికదా వారు మన విరోధులు కాబట్టి,

మన ప్రయత్నాలకు అడ్డంకులు కలుగజేస్తూ, ఏమాత్రం అవకాశం దొరికినా మనకు హానిచేసేందుకు ఎంతమాత్రం వెనుకాడరు. కోర్టుకేసులు, దొంగతనాలు, దోపిడులు, హత్యలు, ఎదుటివారిని హీన పరచడం, వారిపై నిందలు మోపడం, వెన్నుపోటు పొడవడం, అపనింద, తప్పులు వెదకడం వంటివి తాత్కాలికంగా, అనుకోకుండా జరిగేవికావు. వీటివెనుక గతంలోని శత్రుభావం, ఈర్ష్యద్వేషాలు పనిచేస్తూవుంటాయి సాధారణంగా ఇలాంటి పనులవెనుక అసంతృప్తికి, ఈర్ష్యాసూయలకు గురయిన వ్యక్తి హస్తం తప్పక వుంటుంది.

మనకు సహకరిస్తున్నవారు, వారి సహాయాన్ని అందించడం నిలుపుచేయడమనేది మన అభివృద్ధికి విఘాతం కలిగిస్తుంది. చక్కగా సహకరించే కొద్దిమంది వ్యక్తుల అండదండలతో, వారి కొద్దిపాటి సహకారంతో, ఒకవ్యక్తి చక్కని, ఆశాజనకమయిన అభివృద్ధిని, అతితేలికగా సాధించ గలుగుతాడు. మరో ముఖ్య విశేషం ఏమంటే ప్రపంచంలో బాగా విజయాన్ని సాధించిన వారి అభివృద్ధి వెనుక, సమర్థులయిన సహాయకులుండడం సర్వసాధారణం. ఒకవ్యక్తి తాను ఎంతటి మేధావి అయినా, అత్యున్నతమైన జ్ఞాన సంపదకలిగి,

తెలివితేటలు శక్తిసామర్థ్యాలు కలిగివున్న వాడయినా, ఇతరుల సహకారం లభించకపోయినట్లయితే అతడు ఎటువంటి విజయాన్ని సాధించలేని నిస్సహాయుడవు తాడు. సహకారం అందించక పోవడమనేది, అసూయ ద్వేషమంతటి హానికరమయిన విషయం కాక పోయినా, అభివృద్ధికి అది పెద్ద పర్వతమంతటి అడ్డంకిగా మారిపోవచ్చును. ఈర్ష్య తీవ్రమయిన అనారోగ్య మనుకుంటే, సహాయ నిరాకరణ తేలికపాటి అనారోగ్యం క్రింద లెక్క. ఇవిరెండూ ఒకే జాతికి చెందుతాయి అయితే వీటి స్థాయిలో తేడాలున్నాయి. కాని, వీటి ఫలితంమాత్రం అవాంఛనీయమే !

కొందరు వ్యక్తులు చాలా దుష్టులై వుంటారు. అటువంటి వారిని దండించడం ద్వారానో, సహాయం అందకుండా చేయడం ద్వారానో, వారి హృదయాలలో భయం నింపడం ద్వారానో, వారిని అదుపులో వుంచాలి. ఇలా వుంచేందుకు ఏదో ఒక వ్యక్తి యొక్క శక్తి చాలదు. ప్రజల సంఘటిత ఆత్మవిశ్వాసం వలన మాత్రమే ఇది సాధ్యమవుతుంది. ఇలా ప్రజలు సంఘటితమై మనవెనుక నిలవాలంటే, మన ప్రవర్తన అత్యున్నతమైనదయితేనే సాధ్యపడుతుంది. ప్రజల సహకారం మనవెనుక లేకపోతే, మనమీద

అన్యాయంగా మోపబడిన కోర్టుకేసులో సరయిన సాక్ష్యాలు లభించక, మనం ఓడిపోయి శిక్షించ బడవచ్చును. మన ప్రవర్తన సరయినదయితే, మనమీద అన్యాయమయిన నేరం మోపబడినా ప్రజల సహకారం వుంటే మనకు విజయం తప్పదు. మన సద్గుణాల వలన మనం సరయిన మిత్రులను సమకూర్చుకోగలిగితే, వారి సహకారంతో సమాజానికి హానిచేస్తున్న దుష్టులను ప్రభుత్వానికి అప్పగించి శిక్షించబడేట్లు చూడవచ్చును. లేదా మనమే అతడిని శిక్షించగలుగుతాము. అలాకాక మన వెనుక అండగా నిలబడగలిగే వ్యక్తులను సమకూర్చు కోలేకపోతే, ఎందుకు కొరగాని వారి చేతిలో కూడా వేధింపులకు గురి అవుతాము.

'స్నేహము' అంటే ఇతరులతో నిష్కపటంగా వ్యవహరించడం. ఇది చాలామందిని సమ్మోహితం చేయగల ఒక ఆయుధం వంటిది. అయితే ఇలా నిష్కపటంగా, స్నేహతత్వంతో ఉండేవారిని, ఒక అవకాశంగా అలుసుగా కొంతమంది కపటులు ఉపయోగించుకొని, మోసం చేసే అవకాశం వుంది. అయినా ఇటువంటి మోసాలవలన పెద్దగా హాని కలుగదు. సరికదా ఇలా మోసపోయినందువలన

నలుగురి దృష్టిలో మన వ్యక్తిత్వం ఇంకా ఉన్నతమై మన సాధుత్వం, ప్రఖ్యాతి ఇంకా విస్తరిస్తాయి. ఇంతకు ముందు సంభవించిన హాని కంటే ఎక్కువగా అన్ని విషయాలలోనూ లాభం కలగడం ప్రారంభమవు తుంది.

ఒక వ్యక్తియొక్క విధి వక్రించి అతడు గడ్డుకాలాన్ని ఎదుర్కోవలసివస్తే, అతడికి వున్న విస్తృతమైన మంచి మిత్రబృందం, బంధువర్గం సహకారం వలన అటువంటి పరిస్థితిని అతడు తేలికగా ఎదుర్కోగల్గుతాడు. దైవికంగా కొన్ని ఇబ్బందులను మనిషి తప్పక అనుభవించవలసి వస్తుంది. అయితే గాయత్రీ మంత్రంలోని ప్రథమ చరణం ఉచ్చరించడంతోనే మనలోనికి సత్ప్రవర్తన ప్రవహించి, ధైర్యం పెరిగి ఇటువంటి ఇబ్బందుల నయినా కూడా అతి తేలికగా, సమర్థంగా ఎదుర్కోగలుగుతాము.

బంధువులు లేదా దగ్గరివారి మరణం వలన కొందరు అంతులేని దుఃఖానికి గురై, ఆ ఎడబాటు గురించి రాత్రి పగలు అనకుండా ఆలోచిస్తూ బాధ పడుతుంటారు. ఈ బాధకు కారణం, ఆత్మీయతఅనే భావాన్ని పట్టుకుని వ్రేళ్లాడుతూ అనుబంధం అనే వలలో చిక్కుకు పోవడమే. ఆత్మీయత అనే భావన

చాలా ఉదారమయినదీ, అంతటినీ కమ్ముకునీ, కలుపుకునే స్వభావం కలిగినదీ. ఈభావన కలిగివుంటే, మనకు మన కుటుంబ సభ్యులు భగవంతుడిచ్చిన కానుకలుగానూ, మనం చేసే సేవ సఫలమయ్యేందుకు వారొక మాధ్యమం గాను భావించడం ప్రారంభిస్తాము. ఈ విధమయిన అవగాహన కలిగివుంటే, చావుఅంటే, ఒకవ్యక్తి యొక్క ఆత్మ, అంటే భగవంతునిలో ఒక భాగం, శరీరాన్ని మార్చుకునే ఒక సహజమైన ప్రక్రియగా భావిస్తూ, మనం పెద్దగా బాధపడము. భగవంతుడు, నువ్వు సేవచేసే మాధ్యమాన్ని తీసుకుపోతే, ఆసేవను మరొకరికి ఉపయోగించవచ్చును. అలాగే ఒకరి మరణం వలన మనం దుఃఖానికి బాధకు గురిఅవుతున్నామంటే కారణం, ఆ విఘాతం వలన మన స్థిరత్వాన్ని మనం కోల్పోయి, ఆ చనిపోయిన వ్యక్తి మన ఆస్థిగానూ, అతనిని కోల్పోయినందు వలన మనం మన ఆశ, స్వార్థం, సంతోషాలను కోల్పోయామని భావించడమే !

తాత్కాలిక ఆనందం అనేది చాలా ఆకర్షణీయంగానూ, సవ్యామోహనకరంగానూ, పురిగొల్పేది గానూ వుంటుంది. దృక్పథం విశాలంగా

లేనివారు ఈ తాత్కాలిక ఆనందానికి ఉసిగొల్పబడి, ధాన్యపుగింజలకు ఆశపడి వలలో చిక్కుకుపోయిన పావురాల వలే బాధించబడతారు. గాయత్రి ఈ విధమైన ఆకర్షణ మోహాల వలన ఎదురయే అనర్థాల గురించి 'కుమారా ! నువ్వు ఈ శరీరానివి కావు. నువ్వు ఆత్మవు' అని తెలియజేస్తూ హెచ్చరిస్తుంటుంది. అత్యాశ, విషయవాంఛలకు పురిగొల్పబడి, బలికావడం ద్వారా ఆధ్యాత్మిక రక్షణనుండి పెడత్రోవ పట్టరాదు. శాశ్వతమయిన లాభాలను ఆశిస్తూ తాత్కాలిక వ్యామోహాలను త్యజించగలగాలి. విషయ వాంఛలు తాత్కాలికమే అయినా వాటియొక్క చెడుఫలితాలు మాత్రం చాలాకాలం నిలిచి పోతాయి. అలాగే "సంపన్నుడు'గా వుండడమనే సంతోషం నిజానికి చాలా కొద్ది కాలమే వుంటుంది. అయితే, అవినీతి పరంగా సంపాదించిన ఆస్థివలన మనిషి నేర్చుకున్న దుష్టత్వం, దాని ఫలితమయిన ముళ్ళబాట వంటి భవిష్యత్తు చాలాకాలం నిలిచివుంటాయి. ఇటువంటి హ్రస్వదృష్టి కలిగిన వ్యక్తులు పలురకాల దురలవాట్ల ఉచ్చులో చిక్కుకునే అవకాశం వుంది.

గాయత్రిపై నమ్మకమున్న వ్యక్తులు చాలా దూరదృష్టికలవారిగానూ, భవిష్యత్తును చూడ గలిగిన

వారిగానూ పరిగణించబడతారు. ఇది వారు గాయత్రీ మంత్రంలోని రెండవచరణాన్ని మాత నిర్దేశంగా భావించి, తలదాల్చి పాటించడం ద్వారా సాధించ గల్గుతారు.

దురలవాట్లవలన జీవితంలోని ప్రాణావశ్యకమైన శక్తిని, చివరకు తన జీవితాన్నే కోల్పోతామని తెలిసిన మరుక్షణమే మనిషి వాటిని వదిలివేసేందుకు నిర్ణయించుకుంటాడు. అటువంటి అలవాట్లు, మాదకద్రవ్యాలకు అతడు శత్రువుగా మారతాడు. ఒకవేళ అప్పటికే అతడు వాటికి అలవాటు పడివుంటే, ధైర్యంగా వాటిని వదిలిపెట్టి, ఇతరులను కూడా అలాచేయమని ప్రబోధిస్తాడు. వ్యామోహాన్ని, వాచాలత్వాన్ని అదుపుచేసుకోవడం ద్వారా నాలుకను చాలా మితంగా వాడుతూ సద్వినియోగం చేయగలుగుతాడు. బ్రహ్మచర్యాన్ని దీర్ఘకాలం పాటిస్తూ సామాన్యమైన ఆహారాన్ని మితంగా నియమిత సమయాలలో మాత్రం భుజిస్తాడు. ఉపవాసదీక్ష ఆచరణ ద్వారా ఇంద్రియాలను నిగ్రహించగలుగుతాడు. ఏఒక్క నిముషమూ వృధాకాకుండా, ప్రతి నిముషమూ ఫలవంతమయేట్లు తన పనులను ఒక ప్రణాళికాబద్ధంగా రూపొందించుకుని, ఆచరిస్తాడు.

శ్రమను తన జీవితంలా ప్రేమిస్తాడు, వ్యక్తిగతంగా శ్రమిస్తూ, శ్రమలోని ఆనందాన్ని అనుభవిస్తాడు.

మాదకద్రవ్యాలు, దురలవాట్లు, సోమరితనము, క్రమశిక్షణలేకపోవడం అనేవాటినుండి తప్పించుకున్నవాడు అనారోగ్యానికి గురికాడు. సరికదా ఒకవేళ గతంలో ఏదయినా అనారోగ్యంతో విడువక బాధపడుతుంటే, ఇలా మారిన తరువాత అటువంటి అనారోగ్యాలు కూడా మాయమవుతాయి. క్రమశిక్షణతో వ్యవహరించే వ్యక్తుల జీవశక్తి వృధాగా వినియోగింపబడదు కాబట్టి, వారు పూర్ణాయువు తో జీవిస్తారు. సోమరి తనం వదలివేసే సరికి శరీరంలోని వివిధ అంగాలు సమర్థంగా వాటి జీవితకాలం పూర్తిగా పనిచేస్తాయి. మానసికమైన ఆనందము, సంపాదించే శక్తి ఈరెండూ శారీరక ఆరోగ్యంతో ముడిపడివున్నాయి. రోగి వీటికి దూరమయితే, ఆరోగ్యవంతులు ఎన్నో రంగాలలో అభివృద్ధిని సాధిస్తూ జీవితానందాన్ని సునాయాసంగా అందుకో గల్గుతారు అన్ని సమస్యలనూ నివారించే గాయత్రీ మంత్రంలోని రెండవ చరణం, అనారోగ్యం వలన ఏర్పడే అన్ని సమస్యలనూ క్షణమాత్రంలో నివారిస్తుంది.

మనకు పుట్టుకతోనే అధికారంగా లభించిన ఆనందాన్ని, శాంతియుతంగా అనుభవించే స్థితికి మనలను గాయత్రీమంత్రంలోని రెండవ చరణం తీసుకువెళుతుంది.

చాలామందికి అధ్యయనానికి సమయముండదు. శారీరక వ్యాయామానికి సమయం లేదు, పూజలకు ప్రార్థనలకు సమయం చాలదు. ఇలాగే సంఘానికుపకరించే పనులు చేసేందుకు, మనసును ఉల్లాసంగా వుంచే సంగీతాన్ని వినేందుకు, సాధుపురుషులను కలిసేందుకు చాలామందికి సమయం దొరకదు. ఇందుకు కారణం ఒకటే. వారు ప్రధానంగా చేసే పనితో పైవిషయాలను పోల్చి చూడడం. ఇటువంటి ప్రవర్తన గల వ్యక్తులు సాధారణంగా మిగతా విషయాలన్నీ చాలా అల్పమైనవనీ, ఏమాత్రం పట్టించుకోనవసరం లేనివనీ గట్టిగా అనుకోవడమే దీనికి కారణం. ఏదయితే ముఖ్యం, అవసరం అని అనుకోవెూ, ఆపని చేసేందుకు మనకు తీరిక లభించదు. అలాగే మనం ముఖ్యం అని భావించిన పనిని, మిగతా పనులన్నింటినీ ప్రక్కకునెట్టి, ముందు ముగిస్తాము. పనిద్వారా లభించే ధనంయొక్క ఆకర్షణ చాలా శక్తివంతంగా వుండి, జీవితం ద్వారా లభించే

ఆనందాన్ని, తృప్తిని పొందేందుకు అవసరమైన తీరికను లభించనీయకుండా చేస్తున్నది.

ధనం వైపు వ్యామోహం, ఆకర్షణ తగ్గి, ధనాన్ని సంపాదించడం అనేది ఒక లక్ష్యంగా కాక అది ఒక సాధనంగా చూడగలిగినప్పుడు మాత్రమే జీవితంలో అన్నిరంగాలలో నిజమైన అభివృద్ధి సాధ్యపడుతుంది. జ్ఞాన సముపార్జన, ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిత్వ విలువ, స్థాయిలను పెంచుకోవడం, సున్నితమైన హాస్యంతో ఆంతరంగిక ఉత్సాహాన్ని పెంచుకోవడం, మనో ప్రకృతిని ఉన్నతం చేసుకోవడం, సాంఘిక బాధ్యతలను నెరవేర్చడం, సంఘసేవ నిమిత్తం సమయాన్ని వెచ్చించడం, అన్నింటికంటే ఉత్తమంగా ఆధ్యాత్మికతను ప్రతిబింబించడం ఇవన్నీ కూడా ధనసంపాదనకంటే ప్రాముఖ్యత లేనివి ఎంత మాత్రమూ కావు. ధన సంపాదన నిమిత్తం వినియోగించబడిన విధంగానే ఈ కార్యకలాపాలన్నింటికి సమయాన్ని, మేధాశక్తిని ఉపయోగించాలి. అయితే అలా ధనానికి ఇవ్వబడిన అధికప్రాముఖ్యత తగ్గించి దానికి ఎంత విలువ ఇవ్వాలో అంత మాత్రమే ఇచ్చినప్పుడు అది సాధ్యపడుతుంది. వస్తు సామగ్రికి ప్రాముఖ్యత ఇవ్వవలసినదే. అయితే అది, దాని ఉపయోగానికి

అనుగుణంగా వుండాలి. మన లక్ష్యం మంచి గుణాలను, ప్రత్యేకతలను సాధించేందుకు మాత్రం నిర్దేశించబడాలి.

మంచి తెలివిగల ఆలోచనా విధానం మన జీవితంలోని అనేక చిక్కుముడులను విడదీసి, అనేక సమస్యలను సమూలంగా, సునాయాసంగా తొలిగించగల్గుతుంది. సాధారణంగా సంపదలేదనో, వారసులులేరనో ఎంతగానో కలతచెందే చాలామందికి, గాయత్రీ మంత్రం లోని మూడవ చరణం చదివి మననం చేయడం వలన కనువిప్పు కలిగి, వారి తప్పను వారు తెలిసికొనేలా చేస్తుంది. అప్పుడు వారు దానిని ఒక చెడ్డపరిస్థితి అని అనుకోరు. ఇలా ఏర్పడినటువంటి లేమి వలన, వారికి అవసరమయిన సమయం తీరిక చిక్కి, ఇతర మార్గాలలో అభివృద్ధి చెందేందుకు వీలు కలుగుతుంది. వారు చాలా వేదనలనుండి, భారాలనుండి, దుష్ట కృత్యాలనుండి రక్షించ బడతారు. సంపద, సౌకర్యాలను పొందేందుకు ఎటువంటి పనిఅయినా చేసేందుకు వెనుకాడని వ్యక్తులు అలా సంపాదించేందుకు రాత్రింబవళ్ళు శ్రమిస్తూ సంపాదన వెనుక పరిగెత్తే వ్యక్తుల కంటే, సరిపడినంత మాత్రమే క్లుప్తంగా సంపాదించ గలిగిన వ్యక్తి చాలావిధాల

లాభాలను పొందగలుగుతాడు. గాయత్రి ద్వారా సాధించిన జ్ఞానమనే వెలుగు మన మేధస్సులో విస్తరిస్తున్నకొద్దీ పేదరికం, లేమి, దౌర్భాగ్యం, అల్పత్వ భావన, ఇంకా కావాలనే తపనలు తగ్గడం ప్రారంభిస్తాయి.

గాయత్రీమంత్రంలోని నాలుగవ చరణం ద్వారా మనం, మనకు అనుకూల, ప్రతికూల పరిస్థితులను తెలివిగా వినియోగించడం, భవిష్యత్తు ఆశాజనకంగా వుంటుందని భావిస్తూనే ఒకవేళ అలాకాక దుష్ఫలితమేదయినా ఎదురైతే దాన్ని తట్టుకోవడం అనే విషయాలను తెలుసుకుంటాము. కష్టాలను, మన ప్రయత్నాలను పెంపొందించే సవాళ్ళగా భావిస్తూ, వాటికి వెరువక ధైర్యంగా నిలబడితే, అప్పుడు వ్యతిరేక పరిస్థితులను కూడా మనం నవ్వుతూ ఎదుర్కొని ముందుకు సాగగలుగుతాము. ఎల్లప్పుడూ సంతోషంగా నవ్వుతూ ఉండాలనే ఆలోచనను మనం పెంచుకుంటే, చిన్న చిన్న విషయాలకు వేదనచెందే దుష్టభావం నుండి మనం విడుదల పొందుతాము. జీవితం అనేది మంచి ఆటగాడి తత్వంతో ఆడబడే ఒక ఆట. మంచి నటులు రంగస్థలం మీద ఆయా పాత్రలకు ప్రాణంపోసి జీవించాలికానీ, ఆపాత్రలచేత

ఎంతమాత్రం ప్రభావితులు కాకూడదు. అలానే జీవితాన్ని కూడా ఇదే భావనతో జీవిస్తూ పరిస్థితులకు ఎంతమాత్రం ప్రభావితం కాకుండా ఉండగలగాలి.

భగవంతుడు ఎవరినయినా ఈ భవ బంధాలనుండి విముక్తుడిని చేయాలనుకుంటే, ఆవ్యక్తి యొక్క విధిని మార్చి, అతడు త్వరగా గతజన్మ పాపకృత్యాల భారాలనుండి విముక్తుడై, తిరిగి పునర్జన్మ, పునర్మరణాల విషచక్రంలో చిక్కుకోకుండా తన సన్నిధిలో ఆ ఆత్మకు స్థానాన్ని కల్పిస్తాడు. ఒక వైపు తన గతజన్మ పాపకృత్యాల భారం తగ్గుతుండగా, మరోవైపు అంత:కరణలోని పవిత్రత పెరుగుతుండగా రెండువైపులనుండి లాభాన్ని పొందుతూ, వ్యక్తి అతడి అంతిమ లక్ష్యలవైపు అతివేగంగా పురోగమించ గలుగుతాడు.

సాధారణంగా మనిషిలోని మంచి గుణాలు పెంపుచేసేందుకే, భగవంతుడు అతడిని అనేక దుష్పరిమాణాలను అనుభవించేటట్లుగా చేస్తాడు. మన స్వంత బిడ్డను కోల్పోవడం ద్వారా అనుభవించిన బాధ దు:ఖం, పరమ పవిత్రమయిన ప్రేమగా మారి అది ఇతరుల పిల్లలపైన ఇనుమడించిన ప్రేమగా వర్షించేలా శక్తి చేయ గలుగుతుంది. *

గాయత్రీ మహామంత్రము

ఓం భూర్భువస్స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి
ధియోయోనః ప్రచోదయాత్

భావము : ప్రాణస్వరూపము, దు:ఖనాశకము సుఖ స్వరూపము శ్రేష్ఠము తేజస్సుగల పాప నాశకమైన దేవస్వరూపమైన పరమాత్మను మేము అంతరాత్మలో ధరించెదము గాక ! ఆ పరమాత్మ మా బుద్ధిని సన్మార్గము వైపు ప్రేరేపించుగాక !

ధైర్యం విడువకండి	2-00
మానసిక సంతులనం	2-00
మన గౌరవగరిమ	2-00
గాయత్రీ - సమస్యలకు ఒక విలక్షణ పరిష్కారం	2-00
సద్గురు వచనామృతం	2-00